విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల  బుధవారం 17 జులై 2024  పేజీలు : 4 వేల : రూ.2


## సచివాలయంలో కలెక్టర్లతో సమావేశమైన
# సీఎం రేవంత్ రెడ్డి...



**హైదరాబాద్ , జులై 17, (మన వార్త)** సచివాలయంలో కలెక్టర్లతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 24, 2023న కలెక్టర్లతో మొదటిసారి సమావేశం నిర్వహించాం. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు.తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే మీరు ప్రజలకు సరైన సేవలు అందించగలుగుతారు.తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి.ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. ఒక శంకరన్, ఒక శ్రీధరన్ లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా మీరు పనిచేయాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి.కేవలం ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా ఎలాంటి సంతృప్తి ఉండదు. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85వేలు ఖర్చు పెడుతోంది. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకం.విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే.. విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారు.కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా మీ పనితనం ఉండాలి.ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత మీపైనే ఉంది. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని అన్నారు.

## రేషన్ కార్డు లేని రైతులెవరూ ఆందోళన చెందవద్దు..




రేషన్ కార్డు లేని రైతులెవరూ ఆందోళన చెందొద్దని, వారికి కూడా రుణమాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రుణం ఉన్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదన్నారు.రేషన్ కార్డు నిబంధన కేవలం కుటుంబ నిర్ధారణ కోసమేనని, కార్డు లేని వారి గురించి వ్యక్తిగత విచారణ చేపడతామన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు? ఎవరి పేరిట రుణం ఉందనే వివరాలను పరిశీలించి రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## బడే భాయ్ - చోటే భాయ్‌కి తేడా ఏం లేదు



హైదరాబాద్ **మన వార్త** :అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు కేటీఆర్ బదులిచ్చారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో దుర్మార్గమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఒక ఇద్దరు ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల్లో ఉన్న డీఎస్పీలు ఫోన్ చేసి పార్టీ మారండి. లేదంటే ప్రాణగండం ఉందని బెదిరించారు. ఇంకా కొందరిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. బీజేపీని వాషింగ్ మిషన్ పార్టీగా విమర్శించిన కాంగ్రెస్ అదే పనిని తెలంగాణలో చేస్తోంది. వేరే రాష్ట్రాల్లో బీజేపీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకుంటే మర్డర్ ఆఫ్ డెమోక్రసీ అంటున్నారు. కానీ మీరు చేస్తున్నది ఏంటని అడిగితే సమాధానం లేదు. కానీ సేమ్ అదే పని తెలంగాణలలో చేస్తున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారకపోతే వారి సొంత ఆస్తులను ధ్వసం చేస్తున్నారు. విజిలెన్స్ దాడులతో బెదిరిస్తున్నారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. బడే భాయ్ – చోటే భాయ్‌కి తేడా ఏం లేదు. ఢిల్లీలో బడే భాయ్ నరేంద్ర మోడీ రాజ్యాంగబద్ధ సంస్థలను ఉపయోగించుకున్నట్లుగానే ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ విభాగాలను ఉపయోగించుకుని మా ఎమ్మెల్యేలను బెదిరింపులకు గురి చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద మాకు సానుభూతి ఉంది. ఎందుకంటే వారిని ఎవరూ కాపాడలేరు. ప్రజలు తప్పకుండా శిక్షిస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఆగని అత్యాచారాలు



హైదరాబాద్ **మన వార్త** : మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన వారిపై దాడులు మాత్రం ఆగడం లేదు. నిత్యం ఎక్కడో ఓ చోట మహిళలపై అకృత్యాలు జరుగుతూనే ఉంటున్నాయి. ఇటీవలే ఏపీలో ఓ చిన్నారిపై ముగ్గురు మైనర్ పిల్లలు అత్యాచారం చేసి, హత్య చేసిన సంగతి తెలిసిందే. ఆ బాలిక మృతదేహం ఇప్పటి వరకు లభ్యం కాలేదు. ఈ ఘటన మరువక ముందే హైదరాబాద్‌లో మరో అత్యాచార ఘటన వెలుగులోకి వచ్చింది. ఆటో డ్రైవర్ అతని స్నేహితులు కలిసి యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఇంటి గొడవలపై భర్తపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. భర్తపై ఫిర్యాదు చేసి తిరిగి ఇంటికి చేరుకున్న క్రమంలో క్యాబ్–అగ్రిగేటర్ ద్వారా ఆటో–రిక్షాను బుక్ చేసింది. పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వస్తుండగా రైడ్–హెయిలింగ్ డ్రైవర్ మరియు అతని సహచరులు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన గత గురువారం (జూలై 13 తెల్లవారుజామున) జరిగింది ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఆటో డ్రైవర్ చాలా దూరం ప్రయాణించి మద్యం సేవిస్తున్న అతని ఇద్దరు స్నేహితులను తనతో పాటు తీసుకువెళ్లాడని ఆ యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. వారు మహిళను మద్యం సేవించాలని కూడా ఒత్తిడి చేశారు. దానికి నిరాకరించడంతో ఆ యువతిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెను బెదిరించి కారులో ఎక్కించి అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యాచారం అనంతరం ఆమెను అక్కడే వదిలేసి డ్రైవర్ అతని స్నేహితులు పారిపోయారు. అక్కడ నుంచి తప్పించుకున్న ఆయువతి ప్రధాన రహదారిపైకి చేరుకుని..100కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.

## రేషన్ కార్డులతో సంబంధం లేకుండా
# ప్రజలందరికీ ఆరోగ్య శ్రీ




హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం, తాజాగా వైద్య రంగానికి ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రజల ఆరోగ్యం కోసం కీలక నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. తాజాగా రేవంత్ రెడ్డి కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం తీసుకున్న కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. రేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఆరోగ్య శ్రీ కార్డులు కలెక్టర్లతో సమావేశంలో రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న అనేక కీలక నిర్ణయాలపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుతో దీనికి లింకు పెట్టకుండా ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వాలని సూచించారు. ఇదే సమయంలో ప్రతి ఒకరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని సచివాలయంలో కలెక్టర్లతో సమావేశంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి సూచించారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇబ్బందులను తొలగించేలా రూరల్ వైద్యులను ప్రోత్సహించేలా ఎక్కువ పారితోషకం ఇవ్వాలని పేర్కొన్నారు.అంతే కాదు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి బెడ్ కు సీరియల్ నెంబర్లు ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గిరిజనులకు సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా కలెక్టర్లు చూడాలని కలెక్టర్లకు రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే
# దమ్ము లేదు

- రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు..
- దేవుళ్ళను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారు..
- నిబంధనలు పేరిట రైతుల నోట్లో ప్రభుత్వం మన్ను కొడుతుంది..
- ప్రజల ఆలోచన పట్ల రేవంత్ రెడ్డికి స్పష్టమైన అవగాహన లేదు..



హైదరాబాద్ **మన వార్త** : రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఒట్టులు వేసి.. దేవుళ్ళను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శలు గుప్పించారు. రుణమాఫీలో నిబంధనలు పేరిట రైతుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్ను కొట్టిందన్నారు. పరిజ్ఞానం లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ఇచ్చిందన్నారు. రుణమాఫీ నియమనిబంధనలు రైతులకు ఉరి తాళ్ళుగా మారతాయన్నారు. రాజకీయ పార్టీలు, నేతలు ప్రజలను మోసం చేయాలని చూస్తారని గతంలో సీఎం రేవంత్ అన్నారని గుర్తుచేశారు. ప్రజల ఆలోచన పట్ల రేవంత్ రెడ్డికి స్పష్టమైన అవగాహన ఉందన్నారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా భరిస్తారు కానీ.. అవమానాన్ని భరించరన్నారు. మోసగాళ్ళను, మాట ఇచ్చిన తప్పినవారిని అంతిమంగా ప్రజలు బొంద పెడతారని హెచ్చరించారు. అతి తక్కువ కాలంలో ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన సీఎం రేవంత్ రెడ్డి అని ఎంపీ విరుచుకుపడ్డారు. మరోసారి మోసగించబడ్డామని అన్ని వర్గాల ప్రజలు అంటున్నారన్నారు. ఐదేళ్ళు అధికారం ఇచ్చారని... ఇష్టం వచ్చినట్లు చేయొచ్చని రేవంత్ భావిస్తున్నారన్నారు. గతంలో విమర్శలు చేసిన రేవంత్.. ఏడు నెలల నుంచి రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చిత్తు కాగితంతో సమానమన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఇతర పార్టీల ఎమ్మెల్యేల మీద ఉన్న ధ్యాస.. ప్రజా సమస్యలపై లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే దమ్ము లేదని.. పేదల ఇళ్ళు కూలగొట్టటమే పనిగా రేవంత్ రెడ్డి సర్కార్ పెట్టుకుందని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):** దశాబ్ది బోనాల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేసే బోనాల చెక్కుల కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లోని శ్రీ విజయ గణపతి స్వామివారిని, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,నిర్వాహకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.

## జిల్లాకు నూతన బస్సుల సంఖ్య పెంచాలి..



**వేములవాడ, జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టడం వల్ల బస్సులలో ప్రయాణికుల రద్దీ పెరగడం వల్ల పురుషులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, పురుషులు సంఖ్య పెరగడం వల్ల బస్సులలో నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పరిమితికి మించి ప్రయాణికులను నిబంధనలు ఏవైతే ఉన్నాయో, ఆ నిబంధన బస్సులో కూడా వర్తింపజేయాలని, పరిమితికి మించి ప్రయాణికులను బస్సులో ఎక్కియకుండా చర్యలు తీసుకొని ఈ జిల్లాలో నూతన బస్సుల సంఖ్యను పెంచే విధంగా ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సురక్షితమైన ప్రయాణం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.

## రాజన్నసిరిసిల్ల జిల్లా లో అమ్మ మాట అంగన్ వాడి బాట..




**వేములవాడ, జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్లలో 13వ వార్డులో అవగాహన సదస్సుకు తల్లిదండ్రులకు బాలలను అంగన్ వాడి సెంటర్లో చేర్పించండి అని వార్డులో ర్యాలీ తీయడం జరిగిందిది ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శైలు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అంగన్ వాడి సెంటర్లను బాలల సంరక్షణ మరియు పౌష్టికమైన ఆహారం మరియు నాణ్యమైన వారికి సంబంధించిన విద్యను బోధించడంలో అంగన్ వాడి కేంద్రం కేంద్రాలను తికర్ణ శుద్ధితో ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు వీటిని అందరూ. వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ లక్కిరెడ్డి రజిని ఆశ వర్కర్ వర్షా అంగన్ వాడి పిల్లలు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా అధ్యక్షులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 16(మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం పాల్వంచ లోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సదుపాయాలు అందుతున్నాయని, గురుకుల సిబ్బంది పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి చదివిస్తూ, వారిలో నైపుణ్యాన్ని పెంచుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ అన్నారు. తరగతి గదులు, వంట గదులు, కంప్యూటర్ శిక్షణ తదితర వాటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు...

## పిల్లలకు తొలిఒడి అమ్మ ,మలిఒడి అంగన్‌వాడీ కేంద్రం..



**వేములవాడ, జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):** చందుర్తి మండలం మల్యాల గ్రామ లో పిల్లలకు తొలి ఒడి అమ్మ అయితే. మలిఒడి అంగన్‌వాడీ కేంద్రాలే కావాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలతో 'అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని చందుర్తి మండలం మల్యాల గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్, వివో సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఇప్పటికే దీనికి సంబంధించి అంగన్వాడీ టీచర్లకు విడతల వారిగా శిక్షణ ఇచ్చారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రెండున్నరేళ్ల వయసున్న చిన్నారులను మరియు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది చిన్నారులకు అక్షరాలు, అంకెలు, ఆటపాటలతో కూడిన విద్యను బోధిస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు మంజుల, శ్రీనివాస్, ధనలక్ష్మి గ్రూప్ సిఎ జె గంగ ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు జ్యోతి, సంధ్య, మంజుల మరియు సహాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహరం పండుగ..



**జమ్మికుంట, జూలై 16( మన వార్త ప్రతినిధి):** మొహరం పండుగ అంటేనే పిర్ల పండుగ అంటారు. త్యాగానికి ప్రతీక జరుపుకునే ఈ పండుగలో ముస్లింలతో పాటు హిందువులు సోదరభావంతో వైభవంగా జరుపుకుంటారు. మతసామరస్యానికి ప్రతీక గా పిలిచే పీరీల పండుగ ఉత్సవాలు జమ్మికుంటలో ఘనంగా జరిగాయి. జమ్మికుంట పట్టణంలో పీర్ల పండుగ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పీరీలను ఎత్తుకొని పురవీధుల గుండా తిరుగుతూ ప్రతి ఇంటి గడప తట్టారు. దీంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. కులమతాలకతీతంగా నిర్వహించే ఈ పండుగను కోరిన కోరికలు తీర్చాలంటూ భక్తులు పీరీలకు ఊదు, దస్తి, మలిదముద్దలు, బెల్లం కానుకలుగా సమర్పించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి విరాళం..



**జమ్మికుంట, జూలై 16( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం కొలువైన కోరిన కోర్కెలు తీర్చే శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ అబివృద్ధికి బిట్ల ప్రవీణ్ 20,116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోనగంటి రాము, పొనగంటి సతీష్,పొంగంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీ 27 వా వార్డు సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 16( మన వార్త ప్రతినిధి )**
కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు గారి ఆదేశానుసారం సీపీఐ జిల్లా నాయకులు సాబీర్ పాషా మున్సిపల్ డీఈ 27వ వార్డు ఏ పవర్ బస్తి ఈ స్ట్రీట్ లైట్స్ దో నెంబర్ బస్తి మినీ వాటర్ స్కీం పైప్ లైన్ రోడ్లు కాలువలు రోడ్లకి ఇరువైపులా ఉన్న చెట్ల పొదలు తొలగించాలని తదితర సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు వాటిని త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ డి ఈ నీ ఆదేశించారు ఈ కార్యక్రమంలోసీపీఐ వార్డ్ ఇన్చార్జి రామకృష్ణ ,సురేష్,చోటే మియా,రంగా,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే..



**జమ్మికుంట, జూలై 16( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో చిరు వ్యాపారుల దుకాణాలు దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని,ఘటనకు గల కారణాలను తెలుసుకొని బాధితులను పరామర్శించి ఓదార్చారు. చిరు వ్యాపారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులు అధైర్య పడవద్దని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్నారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆస్తి విలువను అంచనా వేయాల్సిందిగా అధికారులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా చిరు వ్యాపారుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారుల దుకాణాలను పునర్నిర్మించడానికి తన వంతుగా వ్యక్తిగతంగా ఒక్కో బాధితునికి 10000 ఆర్థిక సాయం అందిస్తానన్నారు. అదేవిధంగా మూడు రోజుల్లోపు ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక్కో షాపుకి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన అన్నారు. పునర్నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సంఘటనకు సంబంధించి షార్ట్ సర్క్యూట్ జరిగిందా లేక ఇంకెవరైనా కావాలనే చేశారో తెలుసుకోవాలని పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, మొలుగు సృజన, పూర్ణ చందర్, తాళ్లపల్లి శ్రీనివాస్, కేస్ రెడ్డి, లావణ్య నర్సింగ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ న్యాయవాదిగా విగ్నేశ్వర్ రెడ్డి.



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 17, (మన వార్త)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోదరుడు మందుముల విగ్నేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. విగ్నేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా హైకోర్టులో సేవలు అందించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి మందుముల విగ్నేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు గొప్ప అవకాశం ఇచ్చారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు విజ్ఞేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా, ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తానన్నారు.

## అవోపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో ఫ్ఏ నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ..



**వేములవాడ, జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):** మంగళవారం రోజున జెడ్ పి హెచ్ ఎస్ కోనాయిపల్లి పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు , ఏవి ఓ పి ఎ వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో పరీక్షల కొరకు అవసరమైన ఎఫ్ ఏ నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సదానందం అవోపా యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ కోశాధికారి ఆమెటి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ మద్ది సత్యనారాయణ, చీకోటి ముక్తీశ్వర్, బుస్స బుచ్చిబాబు, ఉపాధ్యాయులు లక్ష్మణ్ ,ప్రసాద్, శ్రీనివాస్, రామస్వామి,నీరజ, కవితా రాణి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి, ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదానందం ,మాట్లాడుతూ నోట్బుక్స్ పంపిణీ కార్యక్రమం కు తమ పాఠశాలను ఎన్నుకున్నందుకు అవోపా వేములవాడ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కైలాస ప్రభాకర్ ను సన్మానించిన ఆర్యవైశ్యులు



**గజ్వేల్ జులై 16(మన వార్త ప్రతినిధి జీ మురళి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ అమెరికా వెళ్తున్న సందర్భంగా మంగళవారం కైలాస ప్రభాకర్ కు శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికిన నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ కైలాస ప్రభాకర్ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ వివిధ సందర్భాల్లో అన్నదానం చేస్తూ ఆర్యవైశ్యులు నిర్వహించే ప్రతి సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ,గజ్వేల్ లో నిర్మిస్తున్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నిర్మాణ కమిటీలో క్రియాశీల పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న కైలాస ప్రభాకర్ అమెరికా వెళ్తున్న సందర్భంగా చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొమరవెల్లి సుధాకర్, రావికంటి చంద్ర శేఖర్ , దొంతుల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## గాంధీభవన్ లో సునీత రావు ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు.



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 17, (మన వార్త)**
గాంధీభవన్ లో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో జరిగిన బోనాల పండుగ జాతరలో పాల్గొన్న మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోల్ల లక్ష్మీ ల తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి- బ్లాక్ మహిళ అధ్యక్షురాలు సాంటిరెడ్డి చైతన్య రెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యర్శి షేక్ రఫీయ బేగం, జిల్లా ప్రధానకార్యదర్శి నిర్మల రెడ్డి, జిల్లా కార్యదర్శి జాజాల రమ్య,మేడ్చల్ మల్కాజిగిరి కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు..

**వేములవాడ, జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బుద్ధ విగ్రహాన్ని ఆయనకు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, గోపు బాలరాజు, సగ్గు రాహుల్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , జూలై 16( మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ మధుర బస్తి సెక్టార్ రామా టాకీస్ ఫోర్త్ సెంటర్ మరియు మధుర బస్తీ టు అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించారు అంగన్ వాడి పాఠశాలకు కొత్త పాఠ్యప్రణాళిక ద్వారా పిల్లలకు ఆట, పాట, కథ, స్వేచ్ఛ, ఆటల ద్వారా సులభతరం నర్సరీ విద్య అంగన్ వాడి కేంద్రంలో మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి రూపొందించారని చెప్పడం జరిగింది ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్ వాడి కేంద్రంలో నర్సరీ విద్య నేర్పించబడుతుంది అని తల్లులకు ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు. ఆయాలు పి హెచ్ సి హెచ్ వి కరుణేశ్వరి ఆశా వర్కర్లు. ఏఎన్ఎంలు బస్తీ ప్రజలు పాల్గొన్నారు

## ఆగ్నిప్రమాద బాధితులకు ప్రణవ్ భరోసా..



**జమ్మికుంట, జూలై 16( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలో జరిగినటువంటి అగ్నిప్రమాదం చాలా బాధాకరమని నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ పట్టంలోని అంబేద్కర్ చౌరస్తాలో చిరువ్యాపారుల దుకాణాలు సోమవారం అర్ధరాత్రి ప్రమాద వశాత్తూ అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా తమ జీవనాధారమైన షాపులను కోల్పోవడం జరిగిందని,సరుకులు అమ్మిన సొమ్ము కూడా దుకాణాలలో వుండటంచేత అగ్ని పాలయ్యాయని ప్రణవ్ ముందు బోరున విలపించారు. వారికి నేనున్నా అని ధైర్యం చెప్పి ఓదార్చారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన కారణాలను చిరు వ్యాపారస్తులతో,అధికారులతో మాట్లాడి,బాధితులకు న్యాయం జరిగేలా మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. సుమారు 35 దుకాణాలకు సంభందించి షాపులు పూర్తిగా దగ్ధం అయ్యాయని,స్థానిక అధికారులకు నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని నివేదిక వచ్చిన తర్వాత నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారస్తులు ఎవరు అధైర్య పడవద్దు ప్రభుత్వం వారిని అదుకుంటుందని భరోసా కలిగించారు.

## నిజాయితీ కి నిదర్శనంగా నిలిచిన నీరజ గ్రేస్



**జహీరాబాద్, జులై 16(మన వార్త ప్రతినిధి):** డబ్బు కే ప్రాముఖ్యతను ఇస్తున్న ఈ కంప్యూటర్ కాలంలో అక్కడక్కడ నిజాయితీ గా జీవించే మనుషులు ఉన్నారనడానికి నిదర్శనంగా టీ నీరజ అనే మహిళ నిరూపించుకుంది. జహీరాబాద్ ఐసిడిఎస్ లో సూపర్ వైజర్ గా టి నీరజగ్రేస్ అనే మహిళ విధులు నిర్వహిస్తుంది. జహీరాబాద్ నుండి హైదారాబాద్ కు వెళ్ళుతున్న సందర్భంలో అదే బస్సులో నీరజ కు ఒక పర్స్ దొరికింది. పర్సులో రెండు తులాల బంగారు గొలుసు, రెండు ఉంగరాలు, ఒక తులం ముక్క పుడక ను గమనించింది. దీంతో దొరికిన పర్సును బస్సు డ్రైవర్ కు అప్పచెప్పింది. బస్సు డ్రైవర్ మియాపూరు డిపోలో మేనేజర్ కు అందజేశారు. పర్సులో ఉన్న ఆధార్ కార్డు, ఐడి కార్డు ఆధారంగా ఫోన్ నంబర్ ను తీసుకుని, సదరు పర్సు పోగొట్టుకున్న వారికి ఫోన్ చేసి పిలిపించారు. డిపో మేనేజర్ సమక్షంలో బంగారం పోగొట్టుకున్న సుజాత శంకర్పల్లి అంగన్వాడి టీచర్ కు ఇచ్చారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ నీరజ కు, డ్రైవర్ కు సన్మానించారు.

## ఎస్ఐ తో మొక్కను నాటించిన బిజెపి నాయకులు



**జహీరాబాద్, జులై 16(మన వార్త ప్రతినిధి):** బదిలీ పై వచ్చిన ఎస్ఐ తో బిజెపి నాయకులు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటించారు. జహీరాబాద్ డిఎస్పీ పరిది చిరాక్ పల్లి పోలీస్ స్టేషన్ కు ఝురాసంఘం పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ రాజేందర్ రెడ్డి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా మొగుడం పల్లి మండల స్థాయి బిజెపి అధ్యక్షులు సాతోలి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎస్ఐ నిశాలువా పూల మాలలతో సత్కరించి మొక్కను బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ బిజెపి నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది సూర్యకాంత్, కృష్ణ, బీజేపి జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ విధులు ఆటంకపరచిన ముగ్గురు రిమాండ్




**-ఎస్సై రామ్మోహన్.**

**గంభీరావుపేట జూలై 16 మన వార్తా ప్రతినిధి** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన శ్రీనాథ్ అను అతడు క్రిమిసంహారక మందు తాగి చనిపోగా, అందుకు తన ప్రేమికురాలు కారణం అని తేదీ 14-07-20 24 రోజున , లింగన్నపేట గ్రామం లో అర్ధరాత్రి సమయంలో రోడ్డుపై కూర్చొని పోలీసు వారు చెప్పిన వినకుండా రోడ్డుపై రాస్తారోకో చేసి ప్రయాణికులకు ఇబ్బందులు చేసినారు మరునాడు 14-07-2024 రోజున ఉదయం శ్రీనాథ్ శవం ను తన ఇంటి నుండి పోలీస్ వారు చెప్పిన వినకుండా అతని శవం ను పోలీస్ వారి మాట వినకుండా, విధులకు ఆటంక పర్చి , పోలీస్ వారిని పక్కకు బలవంతగా నూకేసి, శవం ను గాంధీ విగ్రాహం తీసుకవెళ్ళినారు, అక్కడ కూడా నడిరోడ్డు పై శవం ఉంచి, పోలీస్ వారు చెప్పిన వినకుండా ప్రజల శాంతి భద్రతలకు భంగం కల్గిస్తుం , పోలీస్ విధులకు ఆటంక పరుస్తూ, ప్రజలకు ఇబ్బదులు గురిచేసినారు, ఇట్టి సంఘటనలో మొత్తం 23 మందిపై కేసు నమోదు చేసి, కేసు విచారణ లో భాగంగా మంగళవారం లింగన్నపేట్ గ్రామానికి చెందినా 1) ఈసానిపల్లి శేఖర్ ఏరాజశేఖర్, గంగి నరేష్ ఏ నరేందర్, మరియు కొత్తపల్లి ప్రవీణ్, ముగ్గురిని రిమాండ్ చేసి, కరీంనగర్ జైలుకు తరలించటం జరిగింది, మిగితా వారిని కూడా త్వరలో అరెస్ట్ చేయటం జరుగుతుంది, కావున మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా చట్టం ను ఎవరు చేతులోకి తీసుకున్న, ప్రజలకు, ప్రజా శాంతి ఇబ్బందులు చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన చట్ట పరం అయినా చర్య తీసుకోబడునని హెచ్చరించారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ప్రణవ్ కు వినతి..



**వీణవంక, జూలై 26( మన వార్త ప్రతినిధి ):** వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం గ్రామ నాయకులు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. గ్రామానికి సీసీ రోడ్లు, వీధి లైట్లు కావాలని కోరారు. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన వారికి పింఛన్లు, కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని సమస్యలపై ప్రణవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసారపు ప్రభుదాస్, మద్దుల ప్రశాంత్, దాసారపు రాకేష్, ఇసాక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాదిగలకు న్యాయం చేయాలని

**-మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు జోగారావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 16(మన వార్త ప్రతినిధి)** కాంగ్రెస్ ఎం.పి.ల ఓటమిపై ఇటీవల కాంగ్రెస్ జరిపిన కురియన్ కమిటి ద్వారా వచ్చిన రిపోర్టు పచ్చి అబద్ధం,మాదిగలకు ఒక్క ఎం.పి.సీటు ఇవ్వకపోవడమే కాంగ్రెస్ ఓటమికి ప్రధానకారణం అని ఆరోపించిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ:-మోదుగు.జోగారావులి .కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలేఖర్లతో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద కులం దాదాపు 80 లక్షలు అయ్యిన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎం.పి.సీటు కూడా ఇవ్వకపోవడం వల్లనే 17 ఎం.పి.సీట్లకు,8 ఎం.పి.మాత్రమే పరిమితం అయ్యిందని తెలిపినారు.బి.ఆర్.యస్.పార్టీకి, వ్యతిరేకంగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసికొనివచ్చి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే, అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 17 ఎం.పి.సీట్లకు,ఒక్క ఎం.పి.సీటు ఇవ్వకుండా మాదిగలకు మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేసినారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉండి ఎక్కువ ఎం.పి.సీట్లు గెలవకపోటానికి గల కారణం పై,కురియన్ కమిటి ఇచ్చిన నివేదిక సరియైనకాదు అని తెలిపినారు.కేవలం మాదిగలకు ఒక్క ఎం.పి.సీటు ఇవ్వకపోవడం ప్రధాన కారణం అని అన్నారు.మాదిగల ఓటు బ్యాంకు ద్వారా అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.ఏకపక్షంగా ఈ ఎన్నికలలో ఎం.యల్.ఏ.సీటు, ఎం.పి. సీటు, ఆఖరికి ఉప ఎన్నికలో ఎం.యల్.ఏ.సీటు రేసులో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి జే.ఏ.సి.చైర్మన్, మాదిగ సామాజిక వర్గం డా. పిడమర్తి.రవి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన మేరకు పనిచేసినారు. అలాంటి వ్యక్తినీ కూడా కాంగ్రెస్ పార్టీ గుర్తించక పోవడం, కాంగ్రెస్ పార్టీకి మాదిగల పై ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుస్తుంది. ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు నామినేటెడ్ పదవులలో అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మఖ్యమంత్రిని కోరారులి

## మేయర్ అజయ్ యాదవ్ ను కలిసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు



**మేడిపల్లి, జులై 16, (మన వార్త ప్రతి నిది )** మేడిపల్లి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు(ట్రస్మా) ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తానని మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం మేడిపల్లి మండల ప్రైవేట్ పాఠశాలల సంఘం(ట్రస్మా) అధ్యక్షులు పొనుగోటి రవీందర్ (శ్రీ బ్రిలియంట్ టెక్నో హై స్కూల్) ఆధ్వర్యంలో మేయర్ అజయ్ యాదవ్ ను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువకుడు ఉత్సాహవంతుడు అతిపిన్న వయసులోనే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్ కావడం సంతోషకరమని తెలిపారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా అంచెలంచలుగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువకులకు రాజకీయ భవిష్యత్తు ఎంతగానో ఉందని కితాబిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువస్తామని తెలిపారు. ముఖ్యంగా బడ్జెట్ పాఠశాలల్లో ప్రాపర్టీ టాక్స్, వాటర్ బిల్లులు, కరెంట్ బిల్లులు కమర్షియల్ గా వసూలు చేస్తున్నారని తెలిపారు. బడ్జెట్ పాఠశాలల్లో పేద మధ్య తరగతి ప్రజల చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారని, వారి నుండి అతి తక్కువ ఫీజులు మాత్రమే వసూలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యాలు ట్రస్మా సీనియర్ అడ్వైజర్ నల్ల భాస్కర్ రెడ్డి(జ్ఞాన జ్యోతి ఫార్మసీ కాలేజ్), మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు జేరిపోతుల నాగరాజు, శేఖర్ రావు(పి ఆర్ ఎం హై స్కూల్), మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్( ఆర్యభట్ట స్కూల్), శ్రీకాంత్ రెడ్డి, సత్తయ్య(సత్య సాయి టెక్నో స్కూల్), తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొదలుకానున్న సందడి




**శంకరపట్నం,జూలై 16(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** రాష్ట్రంలో స్థానిక సమరం కోసం అందరూ ఎదురు చూస్తున్నారు.ఇన్నాళ్లు పదవుల కోసం వేచి చూసిన యువకులంతా బరిలో నిలిచేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. మొన్నటి వరకు లోక్ సభ ఎన్నికలు ఉండటంతో స్థానిక ఎన్నికలను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు వాటిపై దృష్టి సారించింది.ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాపర్యటనలో భాగంగా త్వరలోనే ఎన్నికలు ఉంటాయని,పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలను సర్పంచ్,ఎంపీటీసీలుగా గెలిపించేందుకు నేతలంతా కష్టపడాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు కాంగ్రెస్ నేతల్లో కొత్త ఉత్సాహం నింపింది.ముఖ్యమంత్రి జిల్లాల పర్యటన ముగియగానే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందనే చర్చ సాగుతుంది.శంకరపట్నం మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు గాను పంచాయతీ బరిలో నిలిచేందుకు ఎక్కువ శాతం యువత మొగ్గ చూపుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ క్యాడర్ బలంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కో గ్రామం నుండి ఇద్దరి నుండి ముగ్గురు నేనే సర్పంచ్ బరిలో ఉంటా అంటూ ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు.పది సంవత్సరాలు అధికార పార్టీలో ఉండి ఆర్థికంగా ఉన్న బి,ఆర్, ఎస్ క్యాడర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎక్కువ మందిని బరిలో నిలిపేందుకు ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.కాంగ్రెస్ ఓట్లు చీల్చి బి,ఆర్,ఎస్ నుండి సర్పంచ్ గా గెలుపొంది కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరుగుతుంది.ఇటీవల ఎంపీ ఎన్నికల్లో జోరు కనబరిచిన బిజెపి క్యాడర్ సైతం గ్రామపంచాయతీలు చేజిక్కించుకోవాలని తహతాలాడుతుంది.బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో బిజెపి ప్రభావం లేకపోలేదు. ఏదేమైనా ఇంకా రెండు నెలలు వేచి చూడాల్సిందే....

## మేయర్ అజయ్ యాదవ్ ను సన్మానించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 17, (మన వార్త)** మేడిపల్లి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు(ట్రస్మా) ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తానని మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం మేడిపల్లి మండల ప్రైవేట్ పాఠశాలల సంఘం(ట్రస్మా) అధ్యక్షులు పొనుగోటి రవీందర్ (శ్రీ బ్రిలియంట్ టెక్నో హై స్కూల్) ఆధ్వర్యంలో మేయర్ అజయ్ యాదవ్ ను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువకుడు ఉత్సాహవంతుడు అతిపిన్న వయసులోనే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్ కావడం సంతోషకరమని తెలిపారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా అంచెలంచలుగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువకులకు రాజకీయ భవిష్యత్తు ఎంతగానో ఉందని కితాబిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువస్తామని తెలిపారు. ముఖ్యంగా బడ్జెట్ పాఠశాలల్లో ప్రాపర్టీ టాక్స్, వాటర్ బిల్లులు, కరెంట్ బిల్లులు కమర్షియల్ గా వసూలు చేస్తున్నారని తెలిపారు. బడ్జెట్ పాఠశాలల్లో పేద మధ్య తరగతి ప్రజల చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారని, వారి నుండి అతి తక్కువ ఫీజులు మాత్రమే వసూలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యాలు ట్రస్మా సీనియర్ అడ్వైజర్ నల్ల భాస్కర్ రెడ్డి(జ్ఞాన జ్యోతి ఫార్మసీ కాలేజ్), మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు జేరిపోతుల నాగరాజు, శేఖర్ రావు(పి ఆర్ ఎం హై స్కూల్), మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్( ఆర్యభట్ట స్కూల్), శ్రీకాంత్ రెడ్డి, సత్తయ్య(సత్య సాయి టెక్నో స్కూల్), తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదబాధితులకు పోలీసుల ఆర్థిక సహాయం..




**జమ్మికుంట ,జూలై 16( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా పాపారావు బొందలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆర్థికంగా నష్టపోయిన చిరు వ్యాపారులకు హుజురాబాద్ పోలీసులు అండగా నిలిచారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి మంగళవారం సాయంత్రం తన కార్యాలయం వద్ద రేక్కాడితే గానీ డొక్కాడని 10 మంది అగ్ని ప్రమాద బాధితులను గుర్తించి ఒక్కొక్కరికి తక్షణ సహాయంగా రూ. 3000 చొప్పున 30,000 నగదును పదిమందికి అందజేశారు. అగ్ని ప్రమాదం సంభవించి చిరు వ్యాపారుల జీవనోపాధి లేకుండా చేయడం అత్యంత బాధాకరమని, తమ వంతుగా ఏదో ఉడుతా భక్తిగా ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన తీరుపై సమీపంలోని సీసీ కెమెరాలు ఆధారంగా పూర్తిస్థాయి దర్యాప్తుకు చేస్తామని విద్యుత్ ఘాతం అయితే ప్రభుత్వపరంగా ఆదుకునేలా సహకరిస్తామని, ఏదైనా కావాలని చేసినట్లయితే ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని ఎసిపి శ్రీనివాస్ జి హెచ్చరించారు. బాధితులు మనోవేదనకు గురికాకుండా, ఆర్థికంగా కృంగిపోకుండా ఉండేందుకే సబ్ డివిజన్ పోలీసుల సహకారంతో బాధితులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని ఎసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట టౌన్ సిఐలు బొల్లం రమేష్, వి రవి, సబ్ డివిజన్లోని ఎస్ఐలు, అగ్నిప్రమాద బాధితులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో వైద్య శిబిరం..




**జమ్మికుంట, జూలై 16( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు) మరియు మైనార్టీ గురుకుల పాఠశాల (బాలికలు) హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు చేశారు.ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధులు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు.అలాగే మైనార్టీ గురుకుల పాఠశాలలో నీ బాలికలు కు మెన్యూస్ట్రువల్ హైజిన్ మీద అవగాహన కల్పించారు .చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణి చేశారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్స్ సంధ్యారాణి.మహోన్నత, సాజిద్, ,శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,గురుకుల పాఠశాల ప్రిన్సిఫాల్స్ ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌కి కలిసిరాని ఆ పాత్రలు..



**మన వార్త** తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన యువ నటులలో రామ్ పోతినేని ఒకరు. ఈయన దేవదాసు సినిమాతో ప్రేక్షకులను పలకరించి మంచి విజయాన్ని అందుకున్నాడు. ఆ తర్వాత ఈయనకు అనేక విజయాలు తెలుగు బాక్స్ ఆఫీస్ దగ్గర దక్కడంతో ప్రస్తుతం ఈయన టాలీవుడ్ ఇండస్ట్రీ లో మంచి గుర్తింపు కలిగిన హీరోగా కెరియర్ ను కొనసాగిస్తున్నాడు. ఇది ఇలా ఉంటే ఈయన ఆఖరుగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఈస్మార్ట్ శంకర్మూవీ తో మంచి విజయం అందుకున్నాడు. ఈ మూవీ తర్వాత ఈయన వరుసగా ది వారియర్ , స్కంద అనే పవర్ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీలలో హీరోగా నటించాడు. కానీ ఈ రెండు మూవీలు ఈయనకు బాక్స్ ఆఫీస్ దగ్గర నిరాశనే మిగిల్చాయి. రామ్ కి బాక్స్ ఆఫీస్ దగ్గర మంచి విజయాలు దక్కింది దేవదాసు , రెడీ , కందిరీగ లాంటి సినిమాలతోనే. ఈ మూవీలలో యాక్షన్ సన్నివేశాలు ఉన్నా కానీ ఎక్కువ శాతం ఈ మూవీలు లవ్ స్టోరీ మీదే ప్రధానంగా నడుస్తూ ఉంటాయి. ఇక రామ్ ఈ మధ్య కాలంలో వరుసగా భారీ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ లపై ఇంట్రెస్ట్ చూపుతున్నాడు. కానీ వాటి ద్వారా ఈయనకు పెద్ద స్థాయిలో విజయాలు దక్కడం లేదు. దానితో చాలా మంది రామ్ రూట్ మార్చాల్సిన సమయం వచ్చింది. రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీలలో నటిస్తే బాగుంటుంది. ఆయనకు అలాంటి సినిమాల ద్వారానే మంచి విజయాలు వచ్చాయి. అద్భుతమైన క్రేజ్ వచ్చింది. మళ్లీ ఆయన రొమాంటిక్ ప్లస్ కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ లు చేస్తే బాగుంటుంది అని చాలా మంది భావిస్తున్నారు.

# మీరు లేకుంటే నేను జీరో..!



రెబల్ స్టార్ ప్రభాస్ తాజాగా కల్కి 2898 AD అనే పాన్ ఇండియామూవీ లో హీరో గా నటించిన విషయం మన అందరికీ తెలిసిందే. ఈ మూవీ లో టాలెంటెడ్ డైరెక్టర్ కమల్ హాసన్ పాత్రలో నటించగా ...ఈ మూవీ లో రాజేంద్ర ప్రసాద్ , శోభన , మృణాల్ ఠాకూర్ , దుల్కర్ సల్మాన్ , విజయ్ దేవర కొండ ముఖ్య పాత్రలలో నటించారు. దిశా పటాని ఈ సినిమాలో హీరోయిన్ గా నటించగా ... రామ్ గోపాల్ వర్మ , ఎస్ ఎస్ రాజమౌళి , అనుదీప్ కే వీ ఈ మూవీ లో చిన్న చిన్న క్యామియో పాత్రలలో కనిపించారు.వైజయంతి మూవీస్ స్వప్న సినిమాస్ బ్యానర్ పై అశ్వినీ దత్ కూతురు స్వప్న దత్ మూవీ ని నిర్మించగా .. సంతోష్ నారాయణన్ ఈ సినిమాకు సంగీతం అందించాడు. ఈ మూవీ భారీ అంచనాల నడుమ జూన్ 27 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా తెలుగు , తమిళ , కన్నడ , హిందీ భాషలలో విడుదల అయ్యి అద్భుతమైన బ్లాక్ బాస్టర్ టాక్ ను తెచ్చుకుంది. ఈ సినిమా ఇప్పటికే 1000 కోట్లకు పైగా కలెక్షన్ లను ప్రపంచ వ్యాప్తంగా కొల్లగొట్టింది. ఈ మూవీ ప్రస్తుతం కూడా విజయవంతంగా థియేటర్ లలో ప్రదర్శించబడుతుంది. ఇకపోతే తాజాగా ప్రభాస్ ఈ సినిమాసక్సెస్ గురించి స్పందిస్తూ స్పెషల్ గా ఓ వీడియోని విడుదల చేశాడు. అందులో భాగంగా ప్రభాస్ మాట్లాడుతూ ... కల్కి సినిమాలో అద్భుతమైన సక్సెస్ చేసిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. అలాగే నా ఫ్యాన్స్ అందరికీ ధన్యవాదాలు. సినిమాను సూపర్ సక్సెస్ చేసినందుకు థాంక్స్. మీరు లేకపోతే నేను జీరో అంటూ ప్రభాస్ తాజాగా విడుదల చేసిన వీడియోలో మాట్లాడాడు. ఇకపోతే ప్రభాస్ తాజాగా విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో అదిరిపోయే రేంజ్ లో వైరల్ అవుతుంది.

## సామూహిక ఇష్ట లింగార్చన శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం



**-వీరశైవ జిల్లా సమాజం ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్**

**సదాశివపేట, జులై 16 (మన వార్త )** సదాశివపేట చౌకి మఠంలో శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహా స్వామి సానిధ్యంలో సామూహిక ఇష్ట లింగార్చన , శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని జగద్గురుల ఆశీర్వాదం అందుకున్న వీరశైవ జిల్లా సమాజం ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్ .సమాజంలో భక్తిని చాటేందుకు వీరశైవ సమాజం చౌకి మటం వారు నిర్వహిస్తున్న ఈ జపయోగ్న కార్యక్రమం ఎంతో ఆనందదాయకం భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటూ శివ పంచాక్షరి జీవితం నిర్వహిస్తా ఉన్నారు వారికి కూడా ఈ జపయగ్న కార్యక్రమం ఎంతో ఆనందదాయకం భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటూ శివ పంచాక్షరి జపం నిర్వహిస్తున్నారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా అన్నారు.

# సాత్విక్-చిరాగ్ జంటకి సునాయాస డ్రా




పారిస్ ఒలింపిక్స్‌లో భారత స్టార్ డబుల్స్ జోడికి సునాయాస డ్రా లభించింది. బ్యాడ్మింటన్ విభాగంలో పురుషుల డబుల్స్ మినహా.. మిగిలిన విభాగాలకు డ్రాలను విడుదల చేసిన ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య(బిడబ్ల్యుఎఫ్) తాజా మిగిలిన ఉన్న ఒక్క షెడ్యూల్ కూడా విడుదల చేసింది. పురుషుల డబుల్స్‌లో భారత డబుల్స్ జంట సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం గ్రూప్-సిలో చోటు దక్కించుకున్నారు. తొలి రౌండ్‌లో వీరు ఇండోనేషియాకు చెందిన ఫజర్-ముహమ్మద్ జంటతో తలపడనున్నారు. ఒలింపిక్స్ మొత్తం 17 పురుషుల డబుల్స్ జోడిలు బరిలోకి దిగుతున్నాయి. దాంతో, ఒక దాంట్లో నాలుగు చొప్పున మూడు గ్రూపులుగా విభజించారు. నాలుగో గ్రూప్‌లో మాత్రం ఐదు జోడిలు ఉన్నాయి. సాత్విక్-చిరాగ్‌లు గ్రూప్-సిలో ఉండగా.. గ్రూప్-డిలో ప్రపంచ నంబర్-2 కిమ్ అస్ట్రుప్, అండెర్స్ రసమ్ముస్సెన్(డెన్మార్క్) ద్వయంతో పాటు ఏడో సీడ్ టకురో హెకి, యుగో కొబయశి (జపాన్)లతో పాటు చైనా, చైనీస్ తైపీ జోడీలు ఉన్నాయి. పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లే భారత అథ్లెట్ల బృందానికి క్రికెటర్ విరాట్ కోహ్లీ వీడియో మెసేజ్ ద్వారా 'ఆల్ ది బెస్ట్' చెప్పాడు. ఒలింపిక్స్‌కు అర్హత సాధించేందుకు ఎంత కష్టపడ్డారో.. పతకం సాధించేందుకు అంత కష్టపడాలని ఆకాంక్షించాడు. అలాగే ఒలింపిక్స్ సైన్యానికి యావత్ భారతం మద్దతుగా నిలవాలని విరాట్ పిలుపునిచ్చాడు. మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అందరికీ తెలుసు. భారత్ ఇప్పుడు అంతర్జాతీయ సాంకేతిక కేంద్రం. ఇదొక్కటే కాదు క్రికెట్, బాలీవుడ్, యూనికార్న్ స్టార్టప్ కంపెనీలతో పాటు ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచాం. ఇలాంటి గొప్ప దేశానికి అవసరమైన పెద్ద విజయం ఏం కావాలి? ఎక్కువ బంగారం, వెండి, కాంస్య పతకాలు అంతే. ఇండియా..ఇండియా.. ఇండియా.. అనే నినాదాలు మీ చెవిలో మార్మోగుతాయి. చెక్కుచెదరని పట్టుదలతో మన అథ్లెట్లు సగర్వంగా పోడియం మీదకు వెళ్లడానికి దగ్గరైన వేళ వాళ్లను ఉత్సాహపరిచేందుకు నాతో చేతులు కలపండి అని కోహ్లీ స్ఫూర్తిదాయక మాటలతో వీడియోను ముగించాడు.

# తాప్సీ ఆసక్తికర వ్యాఖ్యలు




**మన వార్త** రిలయన్స్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికల పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే.దాదాపు రూ.5 వేల కోట్ల ఖర్చుతో జరిగిన ఈ వివాహ వేడుకలో దేశ విదేశాలకు చెందిన వ్యాపార, రాజకీయ, సినీ తదితర రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. బాలీవుడ్‌కు చెందిన స్టార్ హీరోహీరోయిన్స్ చాలామంది ఈ వేడుకల్లో సందడి చేశారు. ఇదిలాఉండగా, అనంత్ – రాధిక పెళ్లికి హాజరుకాకపోవడంపై తాప్సీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై స్పందిస్తూ.. "నిజం చెప్పాలంటే వాళ్లు నాకు వ్యక్తిగతంగా తెలియదు. పెళ్లి అనేది ఎన్నో అనుబంధాలతో కూడుకున్నది. ఆతిథ్యం ఇచ్చే కుటుంబానికి, అతిథికి మధ్య కనీసం ఏదో ఒకరకమైన అనుబంధం ఉండాలని నేను భావిస్తా. అలాంటి వివాహాలకు మాత్రమే హాజరవుతాను" అని తాప్సీ చెప్పారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆమె మూడు చిత్రాల్లో వర్క్ చేస్తున్నారు. 'వో లడ్కీ హై కహాన్', 'ఫిర్ ఆయీ హసీనా దిల్‌రుబా', 'ఖేల్ ఖేల్ మే'లో నటిస్తున్నారు. ఈ ఏడాదిలోనే తాప్సీ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. తన ప్రియుడు మథియాస్ బోతో ఏడడుగులు వేశారు.

# షారుఖ్ సినిమాలో సౌత్ స్టార్..?



**మన వార్త** బాద్షా షారుఖ్ ఖాన్ పఠాన్ తో తిరిగి ఫాం లోకి వచ్చి లాస్ట్ ఇయర్ బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టాడు. షారుఖ్ ఫ్యాన్స్ అందరికీ ఆయన మాస్ కంబ్యాక్ క్రేజీగా అనిపించింది. షారుఖ్ ఖాన్ తన నెక్స్ట్ సినిమా సుజయ్ ఘోష్ డైరెక్షన్ లో చేయబోతున్నారని తెలుస్తుంది. షారుఖ్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సౌత్ స్టార్ విలన్ గా నటించనున్నారట. ఈమధ్య పాన్ ఇండియా లెవెల్ లో సౌత్ స్టార్స్ కి మంచి డిమాండ్ ఏర్పడింది. వాళ్లని బీ టౌన్ ఆడియన్స్ బాగా ఆదరిస్తున్నారు. అందుకే సౌత్ స్టార్స్ క్రేజ్ ని క్యాష్ చేసుకునేలా బాలీవుడ్ స్టార్స్ సినిమాల్లో కూడా వాళ్లని తీసుకుంటున్నారు. ఐతే బాలీవుడ్ ఆఫర్ వస్తే ఏ స్టార్ మాత్రం కాదంటాడు చెప్పండి. అందుకే సౌత్ యాక్టర్స్ కూడా హిందీ సినిమా అవకాశాలను వినియోగించుకుంటున్నాడు. షారుఖ్ ఖాన్ కొత్త సినిమాలో సౌత్ స్టార్ నటిస్తాడని తెలిసినప్పటి నుంచి ఆ స్టార్ ఎవరన్నది తెలుసుకోవాలని ఆడియన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. అంతేకాదు సౌత్ స్టార్ ని తీసుకుంటున్నారు అంటే షారుఖ్ తన సినిమాను సౌత్ లో కూడా భారీగా రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారని అర్ధమవుతుంది. బాలీవుడ్ హీరోలకు అన్ని ఏరియాల్లో ఫ్యాన్స్ ఉంటారు. ఐతే టాలీవుడ్‌లో షారుఖ్ కి విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. షారుఖ్ ఖానే స్ట్రైట్ తెలుగు సినిమాల్లో నటించేలా చేయాలని అనుకుంటున్నారు కానీ అది కుదరట్లేదు. అందుకే సౌత్ స్టార్ తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని చూస్తున్నాడు షారుఖ్ ఖాన్. మరి షారుఖ్ తో నటించే ఆ ఛాన్స్ ఎవరు అందుకుంటున్నారన్నది చూడాలి. ఈ సినిమాపై తెలుగు ఆడియన్స్ లో కూడా మంచి క్యూరియాసిటీ పెరిగింది. ఎందుకంటే షారుఖ్ సినిమాలో విలన్ గా నటించేది దాదాపు తెలుగు నటుడే అని అనుకుంటున్నారు.

# ఐసీసీకి సంజాయిషి ఇచ్చుకోవాల్సిన దుస్థితిలో బీసీసీఐ...




**మన వార్త** ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు సంబంధించి బిసిసిఐ, పిసిబి మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ ఇంకా తగ్గడం లేదు. పైగా ఇది చినికి చినికి గాలివాన లాగా మారింది. పాకిస్తాన్ లో తమ జట్టు ఆటగాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ లో ఆడబోరని బీసీసీఐ స్పష్టం చేస్తున్న నేపథ్యంలో.. పాకిస్తాన్ సరికొత్త పల్లవి అందుకుంది. టీమిండియాను ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టే ప్రణాళిక రూపొందించింది. ఛాంపియన్స్ టోర్నీకి ఇంకా ఆరు నెలల సమయం ఉంది. ఈసారి టోర్నీ నిర్వహించే బాధ్యతను ఐసీసీ పాకిస్తాన్ కు ఇచ్చింది.. అయితే పాకిస్తాన్ దేశంలో తమ జట్టును ఆడించేందుకు బీసీసీఐ ప్రారంభం నుంచి విముఖత వ్యక్తం చేస్తోంది. భారత్ – పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే టీమిండియాను బీసీసీఐ దాయాది దేశానికి పంపించకపోవడానికి కారణమని తెలుస్తోంది. అయితే ఇప్పటికే పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఐసీసీకి ముసాయిదా షెడ్యూల్ పంపించింది.. భారత్ ఆడే మ్యాచ్ లు అన్నింటినీ లాహెూర్ లో నిర్వహిస్తామని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ముసాయిదా షెడ్యూల్ లో ఐసీసీకి విన్నవించింది. అయితే తాము ఆ దేశంలో ఆడేది లేదని బిసిసిఐ స్పష్టం చేసింది. " ఆ దేశం – భారత్‌కు మధ్య విరోధం కొనసాగుతోంది. సరిహద్దుల్లో ఏదో ఒక ఉద్రిక్తత చోటు చేసుకుంటున్నది. 2008 నుంచి ఆ దేశంలో మా జట్టు ఆటగాళ్లు పర్యటించడం లేదు. అలాంటప్పుడు మేము సరికొత్త నిర్ణయం తీసుకోలేం. మా జట్టు ఆటగాళ్లు పాకిస్తాన్ లో పర్యటించాలంటే కచ్చితంగా మా దేశ ప్రభుత్వం అనుమతి ఉండాల్సిందే. ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా మేము ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని" బీసీసీఐ బాధ్యులు ఇప్పటికే పలు వేదికలపై ప్రకటించారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు పాకిస్తాన్ కు వెళ్లకపోతే లేదా భారత జట్టును పంపేందుకు భారత ప్రభుత్వం ఒప్పుకోకపోతే రాతపూర్వక రుజువు ఇవ్వాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు బీసీసీఐని కోరింది. తదుపరి చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఫిబ్రవరి లేదా మార్చిలో నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో.. టీమిండియాను పాకిస్తాన్ కు పంపేందుకు భారత ప్రభుత్వం నిరాకరిస్తే.. దీనికి సంబంధించి మాకు రాతపూర్వక రుజువు ఇవ్వాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కోరుతోంది. ఈరోజు మనం బీసీసీఐ, ఐసీసీకి సమర్పించాలని పాకిస్తాన్ కోరినట్టు తెలుస్తోంది. టోర్నీ నిర్వహణకు ప్రారంభానికి మధ్య ఈ రాతపూర్వక రుజువు ఇవ్వాలని పిసిబి పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది. టీమిండియాను పాకిస్తాన్ కు పంపించే విషయమై భారత ప్రభుత్వం లేదా బీసీసీఐ ఇంతవరకు ఎటువంటి చర్చలు జరపలేదని బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా పేర్కొన్నారు.

# యూరో కప్ విజేత స్పెయిన్



**మన వార్త** జర్మనీ వేదికగా జరిగిన యూరో-2024 టైటిల్‌ను స్పెయిన్ నాలుగోసారి విజేతగా అవతరించింది. సోమవారం జరిగిన హెూరాహెూరీ ఫైనల్లో స్పెయిన్ 2-1గోల్స్ తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది.గతసారి రన్నరప్ అయిన ఇంగ్లండ్ ఈసారి కూడా విజేతగా నిలవడంలో విఫలమైంది. తొలి అర్ధభాగం వరకు ఇరుజట్లు గోల్ కోసం తీవ్రంగా పోరాడినప్పటికీ ఏ జట్టు గోల్ చేయలేకపోయింది. అయితే రెండో అర్ధభాగం ప్రారంభమైన రెండు నిమిషాలకే 47 నిమిషాల వద్ద స్పెయిన్ ఆటగాడు నికో విలియమ్స్ అద్భుత గోల్‌తో ఆ జట్టు ఖాతా తెరిచాడు. 73 నిమిషాల వద్ద ఇంగ్లాండ్ ఆటగాడు కోలె పాల్‌మెర్ గోల్ కొట్టడంతో ఇరు జట్లు 1-1తో సమమయ్యాయి. ఇక 86వ నిమిషంలో స్పెయిన్ ఆటగాడు మైకెల్ ఒయార్జాబల్ గోల్ కొట్టడంతో స్పెయిన్ మరోసారి ఆధిక్యంలోకి వెళ్లింది. అదనపు సమయంలో ఇంగ్లాండ్ గోల్ చేయలేకపోవడంతో స్పెయిన్ విజేతగా నిలిచింది. జర్మనీ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు థామస్ ముల్లర్(34) సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. సొంతగడ్డపై జరిగిన యూరో చాంపియన్‌షిప్‌లో జర్మనీ జట్టు క్వార్టర్ ఫైనల్లోనే నిష్క్రమించింది. యువతరానికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు వీడియో ద్వారా తెలిపాడు. 'దేశం తరపున ఆడడం నాకు ఎల్లప్పుడూ గర్వ కారణమే. జట్టు సభ్యులుగా మేమంతా కలిసి సంబరాలు చేసుకున్నాం. అప్పుడప్పుడు బాధతో కన్నీళ్లకు కూడా కార్చాం. 14ఏళ్ల క్రితం తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన నేను ఇన్ని రోజులు ఆడతానని అనుకోలేదు. ఈ సందర్భంగా నాకు మద్దతుగా నిలిచిన జర్మనీ జట్టు సభ్యులకు, అభిమానలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని థామస్ యూట్యూబ్ వీడియోలో వివరించాడు. ముల్లెర్ సుదీర్ఘ కెరీర్‌లో 131 మ్యాచ్‌లు ఆడాడు. 2014లో ఫిఫా ప్రపంచ కప్ గెలుపొందిన జర్మనీ జట్టుకు ముల్లర్ కెప్టెన్‌గా ఉన్నారు. ఇప్పటివరకూ 45 గోల్స్ కొట్టాడు.